


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

ఆదివారం 7 డిసెంబర్ 2025 పేజీలు 8


## గ్రామ పంచాయతీ బరిలో రెబల్ సునామీ

**- ప్రధాన పార్టీలకు నిద్రలేని రాత్రులు!**

**- ఎవరిని నమ్మాలి? ఎవరిని జాగ్రత్తగా చూడాలి?**

**- గ్రామాల్లో రాజకీయ రంగు మారుస్తున్న తిరుగుబాటు నాయకులు**

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** పంచాయతీ ఎన్నికల హడావుడితో మండల వ్యాప్తంగా గ్రామాలు రాజకీయ మల్లగుల్లాలతో కిక్కిరిసిపోతున్నాయి. అధికార,ప్రతిపక్ష పార్టీలన్నింటిలోనూ ఒకే పరిస్థితి%ొ% పార్టీ ఆదేశాలకు కట్టుబడి స్వతంత్రంగా నిలబడ్డ రెబల్ అభ్యర్థులు చివరి నిమిషంలో నామినేషన్లు ఉపసంహరించుకుంటున్నప్పటికీ, అసలు గేమ్ ఇంకా మొదలుకాలేదన్న మాట చర్చనీయాంశమైంది. పార్టీలకు ప్రశ్నలు 'సహకరించారా? లేక ఓడిస్తారా?' నామినేషన్ ఉపసంహరణ అంటే రాజకీయంగా ఓ 'ఓకే' సైన్ మాత్రమే. కానీ గ్రామాల్లో మాత్రం మరో సన్నివేశం%ొ%టికెట్ నాకు రాకపోతే? ఇప్పుడు చెబుతే వెంటనే మేమూ వినాలా? అనే విమర్శలు, అసంతృప్తి గుసగుసలు ప్రతి చోట వినిపిస్తున్నాయి. అందుకే పార్టీ నాయకులు ఇప్పుడు పెద్ద లెక్కలు వేస్తున్నారు. ఈ రెబల్స్ నిజంగా సహకరిస్తారా? లేక తప్పుబడిన అభ్యర్థిని అడ్డుకోవడమే తమ టార్గెట్టా? ఓట్లు చీలిపోతాయా? లేక వర్గ రాజకీయాలు మారతాయా? కాంగ్రెస్‌కు తలనొప్పిల పరిణమిస్తుందా? రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో టికెట్ల కోసం పోటీ ఎక్కువ. అందులో చాలామంది టికెట్ రాకపోయిన వారు స్వతంత్రంగా బరిలో నిలబడ్డారు.ఇప్పుడు పార్టీ ఆదేశంతో ఉపసంహరణ చేసినా అంతర్గత అసంతృప్తి గ్రామాల వారీగా పగుళ్లు సృష్టించే ప్రమాదం ఉందని కాంగ్రెస్ శ్రేణులు భయపడుతున్నాయి. బీఆర్ఎస్ తిరుగుబాటు ఊపుతో కొంపముంచే పరిస్థితి గత ఎన్నికల్లో బలంగా ఉన్న చోట్ల బీఆర్ఎస్‌కు ఇప్పుడు రెబల్స్ అడ్డంకి.గ్రామాల్లో తమ ప్రభావంతో నిలబడ్డ రెబల్స్ ఉపసంహరణ తర్వాత కూడా ఆ అభ్యర్థిని దగ్గర నుంచి మేము నడపం అని లోలోపల చెప్పుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గెలుపు తప్పకుండాలంటే ఒక్కో గ్రామం మీద ప్రత్యేకంగా వ్యూహాలు వేయాల్సిన పరిస్థితి బీఆర్ఎస్‌కు తలెత్తింది. బీజేపీ అవకాశాలా? ప్రమాదాలా? బీజేపీ గ్రామాల్లో స్థిరపడాలనుకుంటే, రెబల్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు.కొన్ని గ్రామాల్లో రెబల్స్‌కి బలం ఉండటంతో అసలు పార్టీ అభ్యర్థులు నీరుగారిపోతున్నారు. చోట్లా చోట్ల ఈ అసంతృప్తి బీజేపీకి ఖర్చు చేస్తుందా? లేక లాభం చేకూరుస్తుందా? అని పార్టీ గణాంకాలు చెప్తున్నాయి. గ్రామాల్లో రాజకీయం రోజు రోజుకు మార్పు ఎవరి వైపు గాలి? ప్రతి గ్రామంలో ఇప్పుడు ఒక్కటే చర్చ ఎవరితో ఎవరు ఉన్నారు? ఎవరిని నమ్మాలి? ఎవరు చివరి క్షణంలో వైపు మార్చుతారు? రెబల్ నాయకులు ఉన్న గ్రామాల్లో పోటీ ఒక్కసారిగా మూడు మూలల్లోకి వెళ్లి, ఓటర్లు కూడా తమ లెక్కలు వేసుకుంటున్నారు.గ్రామ పెద్దలు, కుల సంఘాలు, గోత్రాలు అన్ని కలిసి ఎవరి వైపు మొగ్గుతారో అదే ఫలితాన్ని తేల్చనుంది. సారాంశం గెలుపు నిర్ణయించేది పార్టీలే కాదు రెబల్సే ఈసారి గ్రామ పంచాయతీల్లో గెలుపు,ఓటములు కేవలం అభ్యర్థుల మీదే కాదు, రెబల్స్ వైఖరి మీద ఆధారపడనున్నాయి. పార్టీలు కంటే రెబల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న గ్రామాల్లో పరిస్థితి మరింత ఉత్కంఠ రేపుతోంది. ఎక్కడో రెబల్ ఉపసంహరణ గెలుపు తెస్తోంది.ఎక్కడో అదే పరిస్థితి పార్టీని ముంచేస్తోంది.ఈ ఎన్నికల్లో అసలు సస్పెన్స్ ఏమిటంటే ఎవరు రెబల్, ఎవరు నిబద్ధత కలిగిన పార్టీ అభ్యర్థి? అది అర్థం అయ్యేసరికి ఎన్నికల తుది ఫలితాలు స్పష్టమైపోతాయి.




## పడమటి అంజన్న చక్రతీర్థం స్నానం




**మక్తల్ సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి చక్రతీర్థ స్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ ధర్మకర్త పి.ప్రాణేశాచారి ఆధ్వర్యంలో విద్వాన్ రాఘవేంద్ర చార్య వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య చక్రతీర్థం స్థానం నిర్వహించారు. గతంలో దేవాలయంలోనే స్వామి వారికి చక్రతీర్థ స్నానం జరిపించేవారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని తన సొంత ఖర్చుతో దశాబ్దాలుగా పాడుబడిన కోనేటిని పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మొదటిసారి పుష్కరిణి లో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి చక్రతీర్థ స్థానం వేడుకలను రమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కోనేటిలో అంజన్న స్వామి చక్రతీర్థ స్నానం వేడుకలను తిలకించి తరించారు. ఆద్యంతం చక్రతీర్థ స్నానం వేడుక రమణీయంగా సాగింది. అంతకు ముందు స్వామివారి ఆలయంలో హనుమాన్ అష్టక హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కవిత, అర్చకులు అరవింద చారి, బ్రాహ్మణ పరిషత్ సభ్యులు మాన్వి రామారావు, డివి.చారి, సురేంద్ర చారి, విద్యాసాగర్, దేవాదాయ శాఖ సిబ్బంది సత్యనారాయణ, ఆంజనేయులు, కుమ్మరి శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం

**- నివాలర్పించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే.మేఘారెడ్డి**

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డిలు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని, అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు వ్యవస్థకు వెన్నుముక హోంగార్డ్స్

**- హోమ్ గార్డ్స్ రైజింగ్ డే కార్యక్రమంలో ఎస్పీ**

**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలో 63వ హోమ్ గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు హోమ్ గార్డ్స్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హోమ్ గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా జిల్లా హెడ్క్వార్టర్స్ లో పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా హోమ్ గార్డ్స్ చే పరేడ్ నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు పోలీస్ కార్యాలయం గ్రీవెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ హోమ్ గార్డ్స్ తో ఇంటరాక్షన్ నిర్వహించి, సేవా స్ఫూర్తితో పనిచేస్తున్న సిబ్బందికి అభయాన్ని, ప్రేరణను అందించారు. విశిష్ట సేవలందించిన కొంతమంది హోమ్ గార్డులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఎస్పీ హోమ్ గార్డు వ్యవస్థ చరిత్రను స్మరించుకుంటూ 1946 డిసెంబర్ 6న ప్రజల రక్షణ, అంతర్గత భద్రతకు తోడ్పాటు అందించేందుకు స్వచ్ఛంద సేవా దృక్పథంతో ఏర్పాటైనదే హోమ్ గార్డ్స్ వ్యవస్థ అని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, శాంతి%–%భద్రతా పరిరక్షణ, ట్రాఫిక్ వ్యవస్థలో పోలీసులు చేస్తున్న కృషికి కీలక బలంగా హోమ్ గార్డ్స్ నిలుస్తున్నారని పేర్కొన్నారు. "నీతి, నిజాయితీ, డెడికేషన్ అనే లక్షణాలు ఉన్న ప్రతి ఒక్క హోమ్ గార్డు ఒక ఐపీఎస్ అధికారికంటే గొప్పవారు. మీకు మీరు ఎప్పుడూ తక్కువగా అనుకోవద్దుబీ మీరు మీకుటుంబాలకు బలస్తంభాలు, సమాజానికి రక్షణ కవచం," అని పేర్కొన్నారు. అలాగే, "మీకు అప్పగించిన పనులను ఎవరి పర్యవేక్షణ కోసం కాకుండా, మీ స్వజాగ్రత్తతో, బాధ్యతతో పూర్తి చేయాలి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వండి. వయస్సున్న వారు కూడా పోటీ పరీక్షలకు సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకోవాలి," అన్నారు. "హోమ్ గార్డు పోలీస్ వ్యవస్థలో అవిభాజ్య భాగం వారి సంక్షేమానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉంది," అని ఎస్పీ అన్నారు. హోమ్ గార్డుల సంక్షేమం గురించి




మాట్లాడుతూ రోజువారీ వేతనం రూ.921 నుండి రూ.1000కి పెంపు, పరేడ్ అలవెన్స్ రూ.100 నుండి రూ.200కు పెంపు, అలాగే రైన్ కోట్, ఉలెన్ జాకెట్లతో సహా పోలీసుల మాదిరిగానే అవసరమైన సామగ్రి అందజేత, రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ/అసాధారణ మరణం పొందిన 23 మంది హోమ్ గార్డ్ కుటుంబాలకు రూ 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వనున్నారు ఇందులో భాగంగా గద్వాల జిల్లా నుండి ప్రవీణ్ కుమార్ కుటుంబానికి సహాయం అందనుంది అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, కార్యాలయ ఏవో సతీష్ కుమార్, సూపరిండెంట్లు నయుం, నాగమణి, హోంగార్డ్స్ వెల్ఫేర్ ఆర్ ఐ వెంకటేష్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్ విజయభాస్కర్ మరియు జిల్లా హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## సొంతగూటికి కాంగ్రెస్ కార్యకర్తలు



**అడ్డాకుల, సూర్య న్యూస్:** మాజీ ఎమ్మెల్యే ఆల నివాసంలో శుక్రవారం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ కు చెందిన కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరగా శనివారం వడ్డే బాలకృష్ణ వడ్డే అత్తయ్య కావలి కురుమూర్తి లు తిరిగి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రచారంలో ఉన్న మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

## ఎలక్ట్రికల్ ఎస్సీనీ సన్మానించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** నారాయణపేట జిల్లా ఎలక్ట్రికల్ ఎస్ సి నవీన్ కుమార్ ను శనివారం బిజెపి నాయకులు జిల్లా ఓబీసీ మోర్చ మాజీ అధ్యక్షుడు మిర్చివెంకటయ్య,,నారాయణపేట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్ శాలువాతో ఘనంగా సన్మానించారు.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కరెంటు సమస్యలు తీరుతాయని ఆకాంక్షించారు.సమస్యల పరిష్కారానికి బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

## మల్దకల్ మండలంలో ఏకగ్రీవ సర్పంచులు వీరే






**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. నామినేషన్ల ఉపసంహరణ శనివారంతో ముగిసింది. రాజకీయ పరిణాల మధ్య నామినేషన్లను పలువురు ఉపసంహరించుకున్నారు. 25 గ్రామపంచాయతీలకు గాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 1. మంగంపేట్ – బి వెంకటేష్ (సర్పంచ్), రామన్న (ఉప సర్పంచ్) 2.సద్దలోనీ పల్లి– కె. నరసింహులు (సర్పంచ్), నరసింహులు (ఉప సర్పంచ్) 3.చర్ల గార్లపాడు– జి రాముడు (సర్పంచ్) 4.బిజ్వారం – వై. శైలజ రెడ్డి 5. నీలి పల్లి – కురువ శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ప్రజా ఆమోదంతో ఏకగ్రీవమైన మిర్జాపురం సావిత్రి రామచంద్ర రెడ్డిలను అభినందించిన ఎంపీ డి.కె. అరుణమ్మ



**దరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని డ్యాగా దొడ్డి గ్రామం సర్పంచ్ గా ప్రజా ఆమోదంతో ఏకగ్రీవమైన మిర్జాపురం సావిత్రి రామచంద్ర రెడ్డిలను అభినందించిన ఎంపీ డికె. అరుణమ్మ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని, ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మరింత బాధ్యత పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మని మరియు జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డిని గజమాల తో సన్మానించిన డ్యాగా దొడ్డి గ్రామం సర్పంచ్ మిర్జాపురం సావిత్రి రామచంద్రరెడ్డి, బీజేపీ నాయకులు జిల్లా అధ్యక్షుడు టి రామాంజనేయులు,దరూర్ ఎన్నికల ఇంచార్జి బండల వెంకట రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ బండల పద్మావతి ,జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ ఎమ్మెల్యే గా పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి ,మాజీ కౌన్సిలర్ త్యాగరాజు,బిజెపి సీనియర్ నాయకులు రఘు గౌడ్,ఢిల్లీవాల కృష్ణ,మోహన్ రెడ్డి రమేష్,గాంజ సాయి ,శ్రీను ,పాండు, తదితరులు హాజరయ్యారు..

## వెంకటాయపల్లిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి సరిత రెడ్డి

**దేవరకద్ర సూర్య న్యూస్** :.దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామంలో శనివారం నాడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సరిత రెడ్డి వారి కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి-వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ న్యూస్** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీలో భూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మాథ్స్ స్టెమ్ స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రొఫెసర్ జీఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ,స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులలో ఉన్నటువంటి నైపుణ్యాలను గుర్తించి శాస్త్ర సాంకేతిక,రంగాలలో సైంటిస్టులుగా రాణించేందుకు ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు ,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల లలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్నగర్జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లా అంతట గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి జిల్లా పయనం

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్** –ఈ రోజు ఎల్ బి స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించే 69 వ రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి క్రీడాకారిణులు పాల్గొంటారని జిల్లా ఎస్ జి ఎస్ సెక్రటరీ డా ఆర్ శారదా భాయి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.బాలికల డబుల్స్ విభాగం నుండి అపెక్స్ సెంట్రల్ స్కూల్ భయమ్మతోట బ్రాంచ్ నుండి సాహితి ,అన్విత సంస్కార పాఠశాల పాల్గొననున్నారు.సింగల్స్ బాలికల విభాగంలో రిషిత–నగర్ కర్నూల్,వర్షిణి న్యూ రిషి స్కూల్ మహబూబ్ నగర్ నగర్ ,శ్రేష్ఠరెడ్డి గద్వాల క్రీడాకారిణులు పాల్గొంటారని పీడీ తెలిపారు.

## సాయి ఈశ్వర చారి ప్రాణ త్యాగం వృధాకానివ్వం -పియుబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయిశ్వర చారి కి నివాళు లర్పించారు.తన ప్రాణ త్యాగం ఊరికే పోదని 42 శాతం బీసీ రిజర్వేషన్లు వచ్చేంతవరకు పోరాడుతామని అన్నారు .42% ఇస్తామని కేవలం 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించి బీసీలను మోసం చేస్తున్న పార్టీలను బీసీలు గుర్తుంచుకొని తగిన బుద్ధి చెప్తారని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి ముల్కీ ఉద్యమం తొలి దశ తెలంగాణ ఉద్యమం మల్లీ దశ తెలంగాణ ఉద్యమం వరకు అత్యధిక శాతం బీసీల ప్రాణత్యాగాలు చేస్తున్నారు .ఫలితాలు అగ్రవర్ణాలు అనుభవిస్తున్నారు. కానీ ఈ బీసీ ఉద్యమంలో అలాంటి తప్పులు జరగరాదని వ్యూహాత్మకంగా అడుగులు వేసి రిజర్వేషన్లను సాధించుకుందాం అని అధ్యక్షుడు తాయప్ప అన్నాడు. లా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భూమయ్య మాట్లాడుతూ ఉద్యమ సాధనలో ప్రాణాలర్పించడం సరికాదు మేధోపరమైన ఆలోచన ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లను సాధించుకుందాం అన్నారు .ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్ గౌడ్ ,సభ్యులు విద్యార్థులు ,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు






**కోయిల్ కొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న పలుగు తాండ సర్పంచ్ సునీత నాగేందర్, హనుమాన్ గడ్డ తండా మాణిక్యమ్మ, నక్క వానీ కుంట తాండ డి .అనసూయ, సంగ నో ని పల్లి గ్రామపంచాయతీ మేఘానత్ లను సర్పంచులగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి కృషి చేస్తామని వారు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే మా లక్ష్యం అని వారు తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు తెలియజేశారు.అదేవిధంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వివిధ పార్టీల నాయకులకు, గ్రామ పెద్దలకు, ప్రజలకు ఏకగ్రీవమైననూతన సర్పంచులు ధన్యవాదాలు తెలియజేశారు

## చక్ర స్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు




**మల్దకల్ సూర్యన్యూస్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిశీల వాసుడు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజు శనివారం స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. శేషదాసుల చత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను అభిషేకాలు పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలు ముగింపు పలికారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో విజయవంతంగా జరిగాయని భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏమో సత్య చంద్రారెడ్డి మాట్లాడుతూ దేవాదాయ శాఖ భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయని తెలిపారు. ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు భక్తులు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలి ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఇదే విధంగా ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా పరిశుభ్రంగా వంట చేయాలని, తాజా కూరగాయలను వాడాలని, వంట పాత్రలను పరిశుభ్రంగా కడిగి వంటలు చేయాలని, బియ్యం లో ఎటువంటి పురుగులు లేకుండా చూసుకొని బాగా కడిగి రోజు వంట చేయాలనీ తెలియచేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. మిడ్లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించి మార్కులను ఆన్లైన్లో ఎంట్రీ చేయడాన్ని పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనంను పరిశుభ్రంగా చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించి టిఎల్ఎంను ఉపయోగిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేటట్లు బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్. :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం కల్వకుర్తి నుండి హైదరాబాదుకు వెళ్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనాన్ని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తమ బృందంతో కలిసి తనిఖీ చేశారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శివ



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శివ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ నిల్వలు, కోల్డ్‌చైన్ నిర్వహణ విధానం, ఇమ్యూనైజేషన్‌కు సంబంధించిన పలురికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్లను నిర్ణీత ఉష్ణోగ్రతలో భద్రపరచడం, స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించడం, పిల్లల మరియు గర్భిణీల ఇమ్యూనైజేషన్ వివరాలు సక్రమంగా ఆన్లైన్ లో నమోదు చేయడం వంటి అంశాలపై డా. శివ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా. వాణి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసీ అధికారి సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే.... దేశా అభివృద్ధి

### -ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం...

### - సంధ్య, చిన్న అంజి



**మల్దకల్ సూర్య న్యూస్:** గ్రామాలలో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి జరిగినప్పుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన పరుమాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సంధ్య, చిన్న అంజి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఇంటింటికి ప్రచారం చేస్తూ, మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్దే పరమావది గా పనిచేస్తున్నది అని తెలియజేశారు. ప్రజలు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే పేద ప్రజలు ఆనందంగా జీవిస్తారని, ఆర్థికంగా ప్రజలు ఎదుగుతారని అన్నారు. గ్రామంలో మార్పు రావాలి అంటే అధికార పార్టీ బలపరిచిన మమ్మల్ని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందే విధంగా బాధ్యత తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు. జనరల్ బిసి మహిళకు స్థానంలో వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి

### - ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధిలో మార్పు తీసుకొద్దాం

### - సర్పంచ్ అభ్యర్థిగా కె. వెంకటన్న



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ జెడ్పిటిసి సరిత తి ర ు ప త య్య బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో కే. వెంకటన్న ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ఈ అవకాశం కల్పించిన గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య, నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... మేకల సోంపల్లి గ్రామంలో ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందినట్టు అన్ని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే తాను తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ తమ్ముడు, అన్నగా వెంకటన్న అని పిలిస్తే పలుకుతానాన్ని, సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. మేకల సొంపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన వేడుకున్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల ఆర్‌సిఓను సస్పెండ్ చేయాలి

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు డిమాండ్



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** క్షేత్ర స్థాయిలో ఆర్‌సిఓ పర్యవేక్షణ లేనందు వల్లనే జడ్చర్ల మండలంలోని కోడుగల్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని పై ఒక సంవత్సరం నుంచి మహిళ వైస్ ప్రిన్సిపాల్ లైంగిక వేధింపులకు గురిచేసిన ఆర్‌సిఓ గుర్తించకపోవడం ఏమిటని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు శనివారం ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహిస్తూ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తో సహా ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సివోని కూడా వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేట్ గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామని ఒకపక్క ముఖ్యమంత్రి చెబుతున్న, క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక చాలా గురుకులలో ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపల్‌లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ఆర్సిఓలకు ఫోన్లు చేసిన చాలా వరకు ఎత్తడం లేదు, నాయకులు ప్రశ్నిస్తే స్టేట్ ఆఫీస్‌కి వచ్చాము, మీటింగ్‌లో ఉన్నాము అని సమాధానం చెబుతున్నారు. పేద విద్యార్థుల కోసం గురుకులాలు ఏర్పాటు చేసిన, ప్రతి విద్యార్థి పై ప్రభుత్వం లక్షల్లో ఖర్చు చేసిన మెనూ ప్రకారం భోజనం అందించకుండా ఆయా గురుకుల ల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు,ఆర్సిఓ లు కుమ్మక్కై ఇష్ట రీతిగా వ్యవహరించి సరైన భోజనం విద్యార్థులకు అందించడం లేదన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్‌సిఓలు, జిల్లా అధికారులు ప్రతిరోజు ఒక గురుకుల పాఠశాల, కళాశాలలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,నాయకులు మహేష్, శేఖర్ మన్సూర్ పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల నిర్వహకులు అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం ఈడియం వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 72 మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. అలా కాదని నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు వసూళ్లకు పాల్పడి మీ సేవ కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ కేంద్రాలకు వచ్చే రైతులతో సహృదయంతో మెలిగి వారికి మంచి సేవలు అందించాలన్నారు. ప్రతి మీ సేవ కేంద్రంలో రేట్ చార్టు( ధరల పట్టిక ) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే ఈడీఎం ఆధ్వర్యంలో బృందాలు ఏర్పాటు చేసి మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎక్కడైనా నిబంధనలను విరుద్ధంగా వసూళ్లు చేస్తున్నట్లు తేలితే మీ సేవ రద్దు చేయడమే కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్వాహకులు సమయపాలన పాటిస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డిఎం, మీసేవ కేంద్రాలు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరు తండా సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మూడవత్ లక్ష్మి



**మదనాపురం సూర్య:** మదనాపూర్ మండలంలోని కోన్నూరు పెద్ద తండా గ్రామ సర్పంచ్ ఎస్టీ మహిళ కోటలో జీవన అనుభవం, విలువలు, గ్రామ అభివృద్ధిపై గాఢమైన ఆసక్తి కలిగి ఉన్నటువంటి నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగామూడవత్ లక్ష్మి మీ ముందుకు వస్తున్నారూ నిర్వర్తించే అంశాలు జీవితములో ఎన్నో అనుభవాలను ఎదుర్కొని, బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వాళ్లతో మమేకమై తెలుసుకొనే కల్మషం లేని నాయకురాలిగా మీ ముందుకు రావడం జరిగింది. గ్రామ అభివృద్ధి, స్వచ్ఛత, మంచి రహదారులు, పారిశుధ్యం, త్రాగనీరు, విద్య ఆరోగ్యం వంటి అంశాల మీద ప్రత్యేక దృష్టి పెట్టడం గ్రామంలో సామూహిక అభివృద్ధి కోసం కష్టపడాలనే సంకల్పం కలిగి ఉండడం గ్రామం మంచి కోసం ఎప్పుడైనా అందుబాటులో 24/7 ఉండడం నిష్కలంగా అందరితో కలిసిమెలిసి పనిచేసే గుణాన్ని కలిగి ఉండడం వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు, యువతకు అందరికీ చేయూతఇవ్వడం పైన ఉన్న అన్ని అంశాలను నెరవేరుస్తామని హామీ ఇస్తూ మరొక సారీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అదేవిధంగా కొన్నూరు పెద్ద తండా ప్రజలను కోరడమైనది. ఈ కార్యక్రమం లో దేవరకద్ర నియోజకవర్గం మహిళా అధ్యక్షులురాలు జయంతి, మహేష్ యాదవ్, శివడు, రాజు నాయక్, రాంచేందర్ నాయక్, హనునంతు, వీరేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏక గ్రీవ సర్పంచ్‌ల దంపతులకు ఘన సన్మానం







**మద్దూరు సూర్య న్యూస్** ఉమ్మడి మద్దూరు మండలం మోమినాపూర్ కొత్తపల్లి మండలం . నిడ్జింత గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గుళ్ళ శ్రీదేవి,రవికుమార్, నిడ్జింత చెన్నూరు రజిత శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సందర్భంగా గ్రామంలో శనివారం నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతు , మాజీ కౌన్సిలర్ వెంకట్ రాములు పటేల్ శ్రీను,బీమేశ్ రెడ్డి , నరేష్, బాల్రాజ్, విజయ్,నాగేష్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తుల సమక్షంలో పలువురు ఘనంగా సన్మానించారు. అవకాశం ఇచ్చిన ప్రజల విశ్వాసానికి తమ దంపతులు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధి పట్ల సంకల్పంతో పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థుల నాయకత్వ ప్రతిభ

## - మెరిసిన ప్రిజమ్ స్కూల్ మాక్ అసెంబ్లీ




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** స్థానిక ప్రిజమ్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం విద్యార్థులు భారీగా పాల్గొంటూ సందడి చేసింది. విద్యార్థుల నాయకత్వ ప్రతిభ , నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచన, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. ఆరవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థులు ఎమ్మెల్యేలు, మంత్రులు, స్పీకర్, ప్రతిపక్ష నేత తదితర రాజకీయ పాత్రల్లో ప్రవేశించి అసెంబ్లీ కార్యకలాపాలను ప్రతిబింబించేలా తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల నటన, ప్రతిస్పందనలు ఉపాధ్యాయులతో పాటు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ముఖ్యపాత్రలను విద్యార్థులుఇలా పోషించారు: స్పీకర్: కావ్య సాగర్ ముఖ్యమంత్రి: కౌశిక్ డిప్యూటీ ముఖ్యమంత్రి: అద్విక ప్రతిపక్ష నేత: రిషిత కేసీఆర్ పాత్ర: రిషిక డీఎస్పీ: సంజయ్ విద్యాశాఖ మంత్రి: జాగృతి సిద్దిపేట ఎమ్మెల్యే: అల్లంపల్లి శ్రీహిత్ మాక్ అసెంబ్లీ నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు నిరంజన్, దేవేందర్, నరేష్, రామకృష్ణ, సలీం, రవి నాయక్, రాజు, భరత్, సుస్మిత, బలిందర్ నాయక్ తదితరులు సహకరించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించడంలో దోహదపడతాయని ప్రిన్సిపాల్ కృష్ణయ్య అన్నారు.

## ఎన్నికల విధివిధానంపై ప్రెసైడింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ : ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రెసైడింగ్ అధికారులుగా నియమించబడ్డ వారికి ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. ఈనెల 11న నిర్వహించే సర్పంచ్ ఎన్నికల విధి విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపిడిఓ పేర్కొన్నారు, ఈ నెల 10న మండల ప్రజా పరిషత్ కార్యాలయ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు సమయానికి హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమావేశంలో ప్రెసైడింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## రికార్డు స్థాయిలో గ్రామపంచాయతీ నామినేషన్లు

**- 27 సర్పంచ్ స్థానాలకు 163 నామినేషన్లు**

**- 222 వార్డులకు 541 నామినేషన్లు**



**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ దశలో ఈసారి రికార్డు స్థాయి స్పందన నమోదైంది. ఈ నెల 3 నుండి 5 వరకు జరిగిన నామినేషన్ ప్రక్రియలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం అభ్యర్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మండలంలోని 27 గ్రామపంచాయతీలకు గాను మొత్తం 163 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ రంగంలోకి దిగగా, 222 వార్డు స్థానాల కోసం 541 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో వరుణ్ తేజ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉన్నదని, అనంతరం తుది జాబితా విడుదల చేసి ఎన్నికల గుర్తులు కేటాయిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈసారి గ్రామీణ రాజకీయాల్లో యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నామినేషన్ కేంద్రాలు అభ్యర్థులు, వారి అనుచరుల రద్దీతో సందడిగా మారాయి. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు.

# ముశ్రీఫ్ఫాలో ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి వెంకటమ్మ





**కోస్గి సూర్యన్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. కోస్గి మండల పరిధిలోని ముశ్రీఫ్ఫా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్లపల్లి వెంకటమ్మ ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం గ్రామ పంచాయతీ పరిధిలోని 1,2,3, వార్డులలో అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి చిట్లపల్లి వెంకటమ్మ ఇంటింటికి వెళ్లి ప్రచారంలో తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తానని ప్రాణాలకు హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టి,విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖలలో వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓట్లను అభ్యర్తించారు. ఈసందర్భంగా నాయకులు చిట్ల పల్లి రామచంద్ర రెడ్డి, రామకృష్ణ రెడ్డి,బొల్లం రాఘవేంద్ర రెడ్డి,,గోపాల్,ఆనంతయ్య,వెంకట్ స్వామి ,పిల్లి తిరుమలప్ప, శివాజీ యూత్ సభ్యులు,అంబ భవాని యూత్ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతా

- ఎమ్మెల్యే సహకారంతో 30 లక్షలతో సిసి రోడ్లు ఏర్పాటు చేసాం.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తా.
- ఒక లక్ష యాభై వేల సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు.
- పార్టీలకు అతీతంగా పనిచేస్తా.
- సర్పంచ్ అభ్యర్థి కుడుముల శ్రీనివాస్ రెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్. :** గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతా అని యంగంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుడుముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పదవి లేకున్నా ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నానని కుడుముల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు, గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గల్లీ గల్లీ కి వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఇప్పటికే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేయడం జరిగిందని కుడుముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, గ్రామంలో త్రాగునీరు, డ్రైనేజీ, సమస్య లేకుండా చూస్తానని తెలిపారు, పొలాలకు వెళ్లే రహదారి దారుణంగా ఉందని ఎమ్మెల్యే సహకారంతో రహదారి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు, గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి వచ్చిన వెంబడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికే 8 ఇండ్లు రావడం జరిగిందని త్వరలో 25 ఇండ్లకు ప్రొసీడింగులు ఇస్తామని పేర్కొన్నారు, గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇప్పించడం జరిగిందన్నారు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎంతోమంది పేద ప్రజలకు ఇప్పించడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తానని సర్పంచి అభ్యర్థి కుడుముల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు, గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధి కోసం మరెన్నో నిధులు తీసుకొచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 11న నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కుడుముల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు.

# ఘనంగా హెూం గార్డుల రైజింగ్ డే

## - ఉత్తమ హెూం గార్డులకు ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా వినీత్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హెూం గార్డుల రైజింగ్ డే ను శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరేడ్ అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో హెూం గార్డులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వారి సమస్యలను వివరంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభ ద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హెూం గార్డులు పోలీ స్ శాఖలో అంతర్భాగంగా కలిపి పనిచేస్తూ, నిష్ట, నిబ ద్ధతతో అద్భుత సేవలు అందిస్తున్నారని అన్నారు. నేరాల నివారణలో, కమ్యూ నిటీ పోలీసింగ్‌లో, అత్యవ సర సేవల్లో హెూం గార్డుల పాత్ర అపారమైందన్నారు. హెూం గార్డుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాలు.రోజువారీ వేతనం 921 నుండి 1000 కు ప్రభుత్వం పెంచిందని, హెూం గార్డు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే యాక్సిస్, ఎచ్ డి ఎఫ్ సి బ్యాంకుల ద్వారా 30 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుం దని, ఔట్ పేషెంట్ చికిత్సకు 10,000 సహాయం, సహజ మరణం / ప్రమాద మరణాల కుయాక్సిస్ బ్యాంక్ ద్వారా 5 లక్షల బీమా సౌకర్యం కల్పి స్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరుపరిశీలనలో ఉందని, కొత్త హెూం గార్డ్ పోస్టులు రిక్రూట్మెంట్ పరిశీ లనలో ఉంది అని తెలిపారు. హెూంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖ లు అంతర్భాగంగా పనిచేస్తుం దని వారి అసాధారణ కర్తవ్యనిర్వహణ చేసే ప్రతి ఒక్క హెూం గార్డు అధికారికి నా ప్రత్యేక సెల్యూట్. మీ సేవలకు పోలీస్ శాఖ తరఫు న పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది బాగా పని చేసిన హెూంగార్డులకు ప్రశంస పత్రా లు ఇవ్వడం జరిగిందని, పోలీసులతో పాటు నన్ను సౌకర్యాలుకల్పించడంతోపాటు విధి నిర్వహణలో క్రమ శిక్షణ, సమయపాలన, బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. హెూం గార్డుల ఆరోగ్యం, ఫిట్నెస్, టీమ్ స్పిరిట్ పెంపునకుగాను వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించామని, క్రీడలలో గెలుపొందిన వారికి, పోలీసు శాఖలో బాగా పని చేసిన హెూం గార్డులకు ఎస్పీ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, హెూం గార్డ్స్ ఇన్చార్జ్ ఎస్సై మద్దయ్య, ఆర్ ఎస్సై శ్వేత, జిల్లాలోని హెూం గార్డులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఊట్కూర్ మహిళా భక్తులు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామానికి చెందిన మహిళా భక్తులు బృందం తిరుమల శ్రీవారి సేవలో వారం రోజులపాటు పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల డిసెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వారు శ్రీవారి దేవాలయంలోని పలు ప్రాంతాలలో, ముఖ్యంగా మహాప్రసాదం లడ్డు తయారీలో ఉపయోగించే జీడిపప్పు (కాజు) సేవలో పాల్గొన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు వారం రోజుల పాటు స్వామి వారి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తమకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని ఇచ్చిందని మహిళా భక్తులు తెలిపారు. అదేవిధంగా తమ బిజ్వార్ గ్రామంలో పాడి పంటలు బాగా పండి, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతునితో మొక్కుకున్నట్లు వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో వసుంధర, పద్మమ్మ, మంజుల, విజయలక్ష్మి, మమత, సత్యమ్మ, జయమ్మ, నర్మద, సుశీలమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాశీంనగర్ తండాల బిఆర్ఎస్ నాయకులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :వనపర్తి మండలం కాశీం నగర్ నాగమ్మ తండా ,ఎర్రగట్టు తండాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు శనివారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.నాగమ్మ తండకు చెందిన మూడవత్ భాగ్యమ్మ, తోపాటు పలువురు యువకులు, ఎర్రగట్టు తండాకు చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు ఎం గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవల్లి రాములు, గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్, శేఖర్, మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రంగదాసు, కురుమూర్తి ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు మల్లేష్ బాబు వెంకటేష్ యాదగిరి తిరుపతి శంకర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో సత్యసాయి బాబా రథ యాత్ర



**పెబ్బేరు సూర్య న్యూస్** పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాల్లో భాగంగా ప్రపంచ శాంతికి సంకేతంగా వనపర్తి జిల్లా శ్రీ సత్య సేవా సమితి ఆధ్వర్యంలో సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథము శనివారం మధ్యాహ్నం పెబ్బేరు పట్టణానికి చేరుకుంది. రథయాత్రలో భాగంగా ఉదయం ఆత్మకూరులో పూజా, ఓంకారము, సాయి గాయత్రి గానాలతో రథంతో శోభాయాత్ర ప్రారంభమైంది. అందులో భాగంగా పెబ్బేరులో హిందూ బంధువులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు రథయాత్రలో పాల్గొన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు నరహరి పుల్లయ్య శెట్టి, కన్వీనర్ రమేష్ రెడ్డి, పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మహేష్, ఇరు సంఘాల సభ్యులు సాయి రెడ్డి, రఘు, సుబ్బయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్, రమాదేవి, సంధ్య, గీత, లక్ష్మి, కవిత, సుభాషిని, సరస్వతి, రవి, నరేందర్, శ్రీధర్, నవీన్, శంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, రామన్ గౌడ్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి

### - సర్పంచ్ అభ్యర్థిగా కె. వెంకటన్న



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ జెడ్పిటిసి సరిత తిరుపతయ్య బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో కే. వెంకటన్న ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ఈ అవకాశం కల్పించిన గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య, నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... మేకల సోంపల్లి గ్రామంలో ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందినట్టు అన్ని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే తాను తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ తమ్ముడు, అన్నగా వెంకటన్న అని పిలిస్తే పలుకుతానాన్ని, సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. మేకల సొంపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన వేడుకున్నారు.

## రాజీమార్గం తోనే కేసులు పరిష్కరణ : సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** రాజీ మార్గం ద్వారా నే కేసులు పరిష్కారానికి అవకాశమని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింద్యా నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు జరిగిన పోలీస్ అఫీషియల్స్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి వింధ్య నాయక్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్క రించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగప డుతుందని తెలిపారు. డిసెంబర్ 13న జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 21న జరుగనుందనీ తెలిపారు. నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలు సుకున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయ ణపేట టౌన్, రూలర్, మాగ నూరు, మద్దూరు, దామర గిద్ద, ఉట్కూర్, కోస్గి, ధన్వా డ, మక్తల్, కృష్ణ, నర్వ, మరికల్, ఎక్సైజ్ ఇతర స్టేషన్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఎక్సయిజ్ శాఖలో పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. ఇదివరకు ఇచ్చిన అన్ని కలిపి 5వేల కేసులను టార్గెట్ను ఆరా తీశారు వాటిని ఈలోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసా గించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను సైబర్ క్రైమ్స్, నాన్ -బైలాల్ వారెంట్ కేసులను, చార్జిషీట్, ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా అని చర్చించారు, హై కోర్ట్ జడ్జి ఆదేశానుసారం ముందు గా పెండింగ్ కేసులను పరి ష్కారం చెయ్యాలని పోలీస్ అధికారులకు తెలిపారు. జాతీయలోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసు కోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావే శంలో జడ్జీలు బి మనోజ్, అవినాష్ పబ్లిక్ ప్రాసి క్యూటర్స్ సురేష్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అంబాత్రాయ క్షేత్రంలో అట్టహాసంగా అయ్యప్ప పడిపూజ

### - ఆదిత్య పరాశ్రీ స్వామీజీ సమక్షంలో భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అంబాత్రాయ క్షేత్రంలో అయ్యప్ప స్వామివారి పడిపూజ కార్యక్రమం శనివారం జరిగింది. ఆదిత్య పరాశ్రీ స్వామీజీ సమక్షంలో జరిగిన ఈ పడిపూజలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాముగౌడ్, బాలాంజనేయులు బృందం ఆలపించిన అయ్యప్ప భజనలు స్వాములందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన అయ్యప్ప భక్తుల నామస్మరణతో అమ్మవారి క్షేత్రం అంతా మారుమోగింది. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామివారు మాట్లాడుతూ... పవిత్రమైన అయ్యప్ప దీక్షను చేపట్టడం అనేది పూర్వజన్మ సుకృతంగా భావించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని, హిందూ ధర్మాన్ని కాపాడాలని ఆయన ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులకు పిలుపునిచ్చారు. ఈ పడిపూజలో ఊట్కూర్ సన్నిధానం గురుస్వాములు రఘువీర్ గురుస్వామి, భగవంతు గురుస్వామి, శంకర్ గురుస్వామి, అయ్యప్ప గురుస్వామి తదితర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మేము బలపరిచిన సర్పంచి అభ్యర్థులను గెలిపిద్దాం

### - గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు నడిపిద్దాంలి
### - స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గట్టు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

**గట్టు సూర్య న్యూస్ :** శనివారం గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గట్టు మండల పరిధిలోని చమన్ ఖాన్ దొడ్డి, ఇందువాసి, బోయలగూడెం, చిన్నోనిపల్లి ఆర్ %ఆ% ఆర్ సెంటర్, మిట్టదొడ్డి గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే మా తరఫున బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలని కోరారు. అదేవిధంగా గట్టు మండలంలో బోయలగూడెం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గట్టు మండలంలో గ్రామాలలో గతంలో నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాంతంలోని ప్రజలు వివిధ ప్రాంతాలకు వలసలుగా వెళ్లేవారు ఇక్కడ కరువు కాటకాలకు నిలయంగా గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధికి నోచుకోలేకపోయాయి అని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గట్టు మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్ పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయం దగ్గర ముస్లింలకు మసీదుల దగ్గర క్రిస్టియన్లకు చర్చి దగ్గర కమిటీ హాల్ లను నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానితో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది ప్రభుత్వ అమలుపరిచిన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీల భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు సబ్సిడీ గ్యాస్, సిలిండర్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం అందించడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం



అమలుపరిచే సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ధార మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం మహిళలకు వివిధ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారు. అదేవిధంగా మండలానికి బస్సు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ కేంద్రం పాయింటును ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. మీ మీ గ్రామాలలో మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, సింగల్ విండో డైరెక్టర్ మహేష్ రెడ్డి, నాయకులు రామాంజనేయులు, కురుమన్న ,బసవరాజ్ గౌడ్, రమేష్, వీరేష్ గౌడ్, షేడ్రిక్ నర్సింహులు, నాగారాజ, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ కు లోబడి అందరు నడుచుకోవాలి : ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, సూర్య న్యూస్:** ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమావళిని లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తగు జాగ్రత్త గా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్వాంస, ప్రేరేపిత వాక్యాలు, నాయకులు, పార్టీ ల గురించి వాట్సాప్ గ్రూప్ లో పోస్టు లు సెండ్ చేసిన, షేర్ చేసిన వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారితోపాటు, గ్రూప్ అడ్మిన్ గా ఉన్నవారు తగు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు అనవసరమైన, వివాదాస్పదమైన, మతపరమైన, వ్యక్తిగతంగా ఇబ్బందులు కలిగించే విషయాలను వాట్సాప్ గ్రూపులలో ఫార్వర్డ్ చేసి అనవసర సమస్యలను కొనితెచ్చుకొని, పోలీస్ కేసుల పాలు కావద్దని సూచించారు అనవసర విషయాలు,వివాదాస్పద విషయాలు గ్రూపులలో ఫార్వర్డ్ అయిన వెంటనే గ్రూప్ అడ్మిన్ గా ఉన్నవారు తక్షణమే వాటిని రిమూవ్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎస్ఐ తెలిపారు.

## ఎన్నికల పర్వంలో అక్రమంగా నగదు రవాణా

- ఆధారాలు లేకుండా 1.66 లక్షల రూపాయలతో చిక్కిన ఇద్దరు వ్యక్తులు
- నగదు స్వాధీనం చేసి నోడల్ అధికారి వద్ద జమ చేసిన శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ ఎలాంటి పత్రాలు లేకుండా భారీగా నగదు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హిమబిందుతోపాటు సిబ్బంది పట్టుకుంది. ఈ క్రమంలో మొత్తం రూ. 1,66,000/- ను స్వాధీనం చేసుకుని వనపర్తి జిల్లా ఎన్నికల నోడల్ అధికారి వద్ద జమ చేశారు. ఎస్సై హిమబిందు తెలియజేసిన వివరాల ప్రకారం వెంకటాపూర్ చౌరస్తానందు వాహనాలను తనిఖీలు చేస్తుండగా నరసైపల్లీ గ్రామానికి చెందిన బీరయ్య వద్ద నుంచి రూ. 1,00,000/- చింతలపల్లి గ్రామానికి చెందిన శేఖర్ వద్ద నుంచి రూ. 66,000/- ఎలాంటి చెల్లుబాటు అయ్యే ఆధారాలు లేకుండానే లభ్యమయ్యాయి అని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నగదు రవాణాపై కఠినమైన తనిఖీలు కొనసాగుతున్నాయని ఎస్సై శ్రీరంగాపూర్ తెలిపారు. ఎలాంటి బిల్లులు, రసీదులు, ఆధార పత్రాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బుతో ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి, నియమాలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పత్తి కొనుగోలు నిబంధనలు సడలించాలి..రైతుకు న్యాయం చేయాలి : రైతు సంఘం నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** ప్రభుత్వం పత్తి కొనుగోలు విషయంలో నిబంధనలు సడలించి పండిన పత్తి మొత్తం కొని రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం నాయకులు మన్నే లక్ష్మీకాంత్, కాట్రే రాములు కోరారు. నారాయణపేట మండలం జాజాపురం గ్రామ రైతు నల్ల నరసింహ కు రెండు ఎకరాల పొలంలో పత్తి పంట పండించిన సందర్భంగా 20 క్వింటాలు దిగుబడి రావడం జరిగిందని తెలిపారు. కానీ ప్రభుత్వము 13 క్వింటాలు స్లాట్ పర్మిషన్ ఇవ్వడం జరిగిందనీ దాంతో మిగిలిన ఏడు క్వింటాల పత్తి ఎవరికి అమ్ముకోవాలని ప్రశ్నించారు. నిబంధనలు ఈ విధంగా ఉంటే పంట పండించిన రైతుకు నష్టపోయే ప్రమాదం ఉన్నదన్నారు. రైతు కౌలు పొలం తీసుకొని పంట పండించిన రైతుకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. నిబంధనలు తొలగిస్తే రైతుకు కొనుగోలు కేంద్రానికి 20 కింటల్ అమ్మే అవకాశం ఏర్పడే అవకాశం ఉండేదినీ అన్నారు. రైతుకు న్యాయం చేసేలా సీసీఐకి,వ్యవసాయ అధికారులకు మార్కెట్ అధికారులకు నిబంధనలు సడలించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## బిసి జెఎసి చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్

- రాష్ట్ర బంద్‌కు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు
- బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్రసమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్‌లో ప్రత్యక్షంగా మహబూబ్నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పాల్గొంటామని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎఐఎస్ఎఫ్ రాజు మట్లాడుతూ ,బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితిలోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు.

## గద్వాల పోలీసుల సత్వర చర్య : సైబర్ బాధితునికి రూ.4.33 లక్షలు రికవరీ - జిల్లా ఎస్పీ

**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా, మల్దకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులో బాధితుడు కోల్పోయిన అమౌంట్ లో రూ.4,33,000 మొత్తాన్ని విజయవంతంగా రికవర్ చేసి రిఫండ్ చేయించామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. సైబర్ మోసంలో పోయిన ఈ మొత్తం, కోర్టు ఆదేశాలు మరియు పోలీసులుబ్యాంకింగ్ వ్యవస్థల సమన్వయంతో తిరిగి సాధించబడటం బాధితుడికి పెద్ద ఉపశమనంగా నిలిచింది. ఈ కేసులో రిఫండ్ ఆర్డర్‌ను ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎన్.వి.హెచ్ పూజిత జారీ చేశారు. అనంతరం డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది రమేష్ ఆచారి, రియాజ్ సంబంధిత బ్యాంకు అధికారులతో సంప్రదించి మొత్తాన్ని బాధితుడి ఖాతాలో జమ చేయించారు. ఈ కేసులో, దర్యాప్తు మరియు ఫాలోఅప్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, మల్దకల్ ఎస్ఐ నందీకర్, సైబర్ వారియర్ అడ్డాకుల నవీన్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ జ్యోతికాంత్ కీలక పాత్ర పోషించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న వేళ, ఇలాంటి రికవరీలు ప్రజలలో నమ్మకం పెంపొందిస్తాయని, సైబర్ అవగాహన అనివార్యమని ఎస్పీ పేర్కొన్నారు. సమయోచిత స్పందన, కోర్టు సహకారం కలిసి బాధితుడికి వేగంగా న్యాయం అందించాయని అన్నారు. ఈ



సందర్భంగా బాధితుడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చి ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదుదారుడు ఒక ఫిర్యాదులో ఐదు లక్షల పైచిలుకు, మరొక ఫిర్యాదులు ఐదు లక్షలు పోయినట్టు ఫైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయగా అందులో గోల్డెన్ హవర్ లో అందిన ఫిర్యాదులో 4,33,000/- రికవరీ చేయడం జరిగింది. సైబర్ నేరం జరిగిన వెంటనే, మొదటి గంటలో ఫిర్యాదు చేస్తే రికవరీ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఈ మొదటి గంటను "గోల్డెన్ అవర్" అంటాము అని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కీలక సేవలందించిన డి-4-సి సిబ్బంది రమేష్ ఆచారి, రియాజ్, మల్దకల్ సైబర్ వారియర్ అడ్డాకుల నవీన్‌లను ఎస్పీ అభినందించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల మాక్ డ్రిల్ : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** జిల్లా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పోలీసుల మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు ఎస్పి డాక్టర్ వినీత్తెలిపారు.శనివారంజిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసులకు ప్రత్యేక సాయుధ బలగాలతో కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాకకంట్రోల్‌లోఅనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఎస్పి వివరించారు. మాక్‌డ్రిల్‌లోభాగంగాఫుట్‌ఫార్మేషన్, టీమ్‌కోఆర్డినేషన్,హెచ్చరిక విధానాలు, చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల ‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అత్యవసర పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సుర క్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని ఎస్పీ తెలిపారు.ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్



కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బం ది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నా మని అన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్ మాబ్ పై ఫైర్ చేశారు. ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై వాటర్ ను ఎలా ఫైర్ చేయాలి, అనంతరం వేపెన్స్ తో ఫైర్, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందనితెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, నరేష్, సునీత,ఆర్ ఎస్సై లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## సిపిఎస్ పాఠశాలలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

**ఊట్కూర్ సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక సిపిఎస్ పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్నాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, అనిల్ మరియు అటెండర్ వెంకటమ్మ తో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్క్రూటీలో తప్పని అభ్యర్థులు



**సూర్య ఉండవల్లి న్యూస్ :** మండలంలోని 15 గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన అభ్యర్థులకు శనివారం స్క్రూటినీ నిర్వహించారు. మండలంలోని సర్పంచులకు 100 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా పరిశీలన చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల నిర్వాణాధికారి తిరుపతన్న ఒక ప్రకటనలో వెల్లడించారు. అన్ని సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. 142 వార్డు నెంబర్లకు 330 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు అధికారి వెల్లడించారు. అందరూ అన్ని స్థానాల్లో పోటీలో ఉన్నట్లు వారు తెలిపారు. అనంతరం విత్ డ్రాలు ఉన్నట్లు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



**గద్వాల సూర్య న్యూస్ :** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని డికె. బంగ్లా లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారతరత్న రాజ్యాంగ నిర్మాతకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ మరియు జిల్లా బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా ఇంచార్జి బాపు రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డికె.అరుణమ్మ మాట్లాడుతూ సమాజ సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయ నాయకుడని డికె.అరుణమ్మ స్మరించారు. ఆయన చెప్పిన రాజ్యాంగ విలువలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకాలు అని పేర్కొంటూ, అంబేద్కర్ చూపిన మార్గం సమగ్ర భారత నిర్మాణానికి పునాది అని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలు, త్యాగాలు, సంకల్పం నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి వస్తువులు వితరణ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తాటికుంట గ్రామానికి చెందిన పారిజాతమ్మ, వెంకటేష్ వారి కుమారుడు సంతోష్ మాన్విక 250 గ్రాముల వెండి చెంబు గ్లాసు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద వారిని సన్మానించారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల పూజిత సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకు దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తిని శాలువా చిత్రపటంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు మధుసూదన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**పదర. సూర్య న్యూస్.** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శనివారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు. విద్యార్థులు వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని పిఈటి ఆంజనేయులు తెలిపారు .వ్యాస రచనల పోటీలలో పాల్గొన్న. విద్యార్థులకు ప్రథమ. ద్వితీయ. తృతీయ బహుమతుల ను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులను ప్రధానం చేసినట్లు పి ఈ టి ఆంజనేయులు. తెలిపారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పూల్య నాయక్. వెంకట్ రెడ్డి. యాదమ్మ. వెంకట్ నారాయణ. శంకర్. రాజేశ్వరి. బాలమని. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ కోసం సాయిశ్వర్ ఆత్మార్పణం

### -సాయిశ్వరాచారి ఘన కినివాళి



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావడంలేదని మనస్థాపం చెంది పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సంగారెడ్డి జిల్లా చెందిన సాయి ఈశ్వర చారి చిత్రపటానికి శనివారము పట్టణంలోని సంత బజార్ చౌరస్తా అదేవిధంగా ప్రధాన రహదారి అంబేద్కర్ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 42% రిజర్వేషన్ అమలు కాక ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు బీసీలకు 42% రిజర్వేషన్ పోరాడి తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది దీనికి ఇక ముందు కూడా ఎవరు ఆత్మహత్యకు పాల్పడవద్దని వారి కుటుంబాలకు దూరం కావద్దని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి పట్టణస్వర్ణకార సంఘం బులియన్ మర్చంట్ తరఫున స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా కార్యదర్శి కొండూరు రవీంద్ర చారి పట్టణ అధ్యక్షులు కొండూరు ప్రతాప్ చారి రాజు చారి విష్ణు చారి వేణు చారి జేపీ చారి అశోక్ చారి బులియన్ మర్చంట్ అధ్యక్షులు రమేష్ ప్రసాద్ అరవింద్ బీసీ సంఘం నాయకులు కాళ్ళ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ చిన్న భీమా రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన డికె.అరుణమ్మ



**గద్వాల సూర్య న్యూస్ :** ఇటీవల మృతి చెందిన నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమ రాయుడు కుటుంబ సభ్యులను మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ పరామర్శించారు. చిన్న భీమ రాయుడు మృతి హత్య అని పోలీసులకు విచారణలో తెలియడంతో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు. కొంత మంది నిందితులు బయట ఉన్నారని , మిగిలిన నిందితులను త్వరలో పట్టుకొని జిల్లాలో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని జిల్లా పోలీసులను కోరారు. భీమ రాయుడు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు హొనిమి రెడ్డి బిజెపి నాయకులు ఢిల్లీవాల కృష్ణ ,రమేష్ కెటి.దొడ్డి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## సాయి ఈశ్వరాచారి ఆత్మబలిదానం చేయడం బాధాకరం



**కల్వకుర్తి సూర్య న్యూస్:** సాయి ఈశ్వరాచారి ఆత్మబలిదానం చేయడం బాధాకరమని బీసీ సంఘం నాయకులు, స్వర్ణకార సంఘం నాయకులు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం వల్ల మనస్థాపానికి గురై ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వరా చారి ఘటనకు నిరసనగా బీసీ సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సాయి ఈశ్వరా చారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆత్మబలిదానాలు వద్దు ఉద్యమాలతోనే బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ చారి, వేణుగోపాల్ చారి, రమేష్ బాబు, శ్రీనివాస చారి, మల్లికార్జున చారి, అశోక్ చారి, బ్రహ్మ చారి, శేఖర్ చారి, బీజేపీ అధ్యక్షులు బాబీ, బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్,ఉద్యోగ సంఘ నేతలు కరెంట్ రాజు,యాదగిరి చారి,జగన్ మోహన్ చారి, జంగాచారి తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవలో యువత ముందుకు రావాలి

### - జాతీయ యువజన అవార్డు గ్రహిత శివ కుమార్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** సామాజిక సేవలో యువత ముందుకు రావాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, భారతదేశ ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "యువత నాయకత్వ లక్షణాలు, దేశంలో సామాజిక సేవలవలన ఉపయోగాలు" పై అవగాహన సదస్సు నిర్వహించారు, కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహిత శివకుమార్ మాట్లాడుతూ యువత సామాజిక సేవలో ముందుకు రావడం వలనదేశాభివృద్ధి జరుగుతుందన్నారు, ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ సంస్థలో ప్రతి ఒక్కరు ఆన్లైన్ లో వాలంటీర్స్ గా నమోదు చేస్కోండి, అలా చేయడం వలన యువతకు అంతర్జాతీయ స్థాయిలో పనిచేసే అవకాశం దొరుకుతుందని తెలిపారు. అనంతరం కళాశాలలో ఉత్తమ విద్యార్థులకు ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ టీషీర్ట్స్,డైరీ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి, సేవా బృందం సభ్యులు లక్ష్మీ నర్సింహ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## అడ్డాకులలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండలంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు వేరువేరుగా పూల బాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ - సీఐ రామ్ లాల్, ఎస్సై నవీద్



**కృష్ణ సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జాతీయ రహదారి 167 కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్ వద్ద శనివారం సీఐ రామ్‌లాల్, కృష్ణ ఎస్సై ఎస్‌ఎం నవీద్ ఎస్‌ఎస్టీ బృందంతో కలిసి విస్తృతంగా వాహనలు తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం అధికారులు నిరంతరం చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, వాహనాలలో తీసుకెళుతున్న అనుమానాస్పద వస్తువులు, నగదు, మద్యం, ఆయుధాలను పూర్తిగా పరిశీలిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని సీఐ పేర్కొన్నారు. అదేవిధంగా గుడేబల్లూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ గ్రామంలో మొత్తం 14 పోలింగ్ బూత్‌లు ఉండగా, వాటిలో పలు కేంద్రాలు సమస్యాత్మకంగా గుర్తించబడిన నేపథ్యంలో ప్రత్యేకంగా తనిఖీలు చేయడం, భద్రతా చర్యలను పటిష్ఠ పరచడం జరిగిందని తెలిపారు. ముందస్తు పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యారికేడింగ్, పోలీసులు బందోబస్తు వంటి అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు సిఐ తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ఎలాంటి ఉల్లంఘనలను సహించబోమని స్పష్టం చేశారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగం గా రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నా యక్, ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ సమక్షంలో శనివారం నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించా రు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచా యతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటా యించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదిత ర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 95 గ్రామ పంచాయతీల సర్పంచ్, 900 వార్డుల స్థానాలకు, 904 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమై జేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డీఈఓ గోవిందరాజులు, డీపీఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన ఊట్కూర్ లో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం డిసెంబర్ 6న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, యువకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, జోగిని వ్యతిరేక పోరాట సమితి నాయకురాలు హాజమ్మ, కొండన్ గోపాల్ తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ సంఘ కార్యదర్శి కొండన్ భరత్, మాజీ అంబేద్కర్ అధ్యక్షుడు ఆర్. హనుమంతు, దశరథ్, సామాజిక కార్యకర్త నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఎంఐఎం మాజీ మండల అధ్యక్షుడు మునీర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎం. భరత్, బీఎస్పీ మండల ఇంచార్జ్ కొక్కు గౌతమ్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొక్కు లింగం, బీఆర్ఎస్ యువ నాయకులు శివారెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు కొక్కు నర్సిములు, తిమ్మప్ప, ఆంజనేయులు, చిన్న తిమ్మప్ప, రాజ్ కుమార్, కొక్కు మల్లేష్ తో పాటు పలువురు యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో ఎన్నికలు నిర్వహించాలి - ఏఎస్పీ రత్నం



**నవాబుపేట్ సూర్యన్యూస్:** గ్రామపంచాయితీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఏఎస్పీ రత్నం పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక గ్రామాలైన కారుకొండ, ఇప్పటూరు, యన్మన్ గండ్లలలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు జరగకుండా,ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచాలని,ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలీసులు నిరంతరం పర్యటిస్తూ స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకోవాలని,ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ డబ్బు, మద్యం విషయంలో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహించాలని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రమ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆశీర్వదించండి అభివృద్ధికి కృషి చేస్తా

### చౌదర్పల్లి పంచాయతీ బీఆర్ఎస్ అభ్యర్థి కమ్మరి నారాయణ



**పాలమూరు సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మహబూబ్నగర్ రూరల్ మండలం చౌదర్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ టిఆర్ఎస్ అభ్యర్థి కమ్మరి నారాయణ అన్నారు. శనివారం గ్రామంలోని ప్రజలను కలిసి ప్రచారం చేపట్టారు. తెలంగాణ ఉద్యమం నుండి 20 ఏళ్ల పాటు కొనసాగుతున్న తనకు మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ , రాజేశ్వర్గౌడ్, కాడం ఆంజనేయులు, పార్టీ పెద్దల ఆశీస్సులతో సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పరిపాలన కాలంలోనే గ్రామంలో 50 లక్షల సీసీ రోడ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజాసేవ చేసేందుకు తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## దేవరకద్ర ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**దేవరకద్ర సూర్య న్యూస్** మండలకేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డా"బి"ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు. మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు,చంద్ర శేఖర్ పోస్ట్ రాజు, జగన్,మెకానిక్ అంజయ్య, చిన్న నర్సిములు, రవి,గిడ్డే రాములు, ఇంద్ర రాజు, వాసు, విలేకరి ఎల్లస్వామి,సాధానంద్ ,దాస్,అరవింద్, భిక్షపతి ,అంజయ్య, వెంకటన్న, దాస్, మన్యం కొండ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు..

## అక్రమంగా నిల్వ ఉంచిన 10.17 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత -రూరల్ ఎస్సై రాముడు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు సాయంత్రం 6 గంటల సమయంలో బొమ్మను పాడు గ్రామంలో బుడ్డ నోళ్ళ చిన్న బుడ్డప్ప ఇంట్లో అదే గ్రామానికి చెందిన బాలప్ప అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్కా సమాచారంతో రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా అట్టి పిడిఎస్ రైస్ 10.17 క్వింటాళ్ల ఉన్నదని బాలప్ప పై డిటి పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గట్టు సూర్య న్యూస్ :** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌక్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రామకృష్ణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు కురుమన్న, సంతోష్, రాజప్ప గౌడ్, వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని ఎన్మనగండ్ల గ్రామానికి చెందిన బ్యాగరి చంద్రయ్య(52)అనే వ్యక్తి శనివారం సాయంత్రం6:30సమయంలో తన ద్విచక్ర వాహనంపై మండల కేంద్రం నుండి ఎన్మన్ గండ్ల గ్రామానికి వెళ్తుండగా తాళ్ళవాగు సమీపంలో బొలెరో వాహనం డీకొట్టగా చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

## విద్యార్థుల విద్య,ఆరోగ్యం, భద్రత పట్ల ఎల్లప్పుడూ అత్యంత శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి నుషిత



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఆహార నాణ్యత, సానిటేషన్, బాత్‌రూమ్ శుభ్రత తదితర వసతులను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, నిత్యజీవిత సమస్యలు మరియు అవసరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల చదువు ప్రగతి, ట్యూటర్లు అందిస్తున్న బోధన విధానం, అధ్యయన సమయాల అమలు, పాఠ్య పదార్థాల అందుబాటుపై వివరాలు సేకరించి, విద్యార్థుల మార్కుల రికార్డులను పరిశీలించారు. వసతి గృహ పరిపాలన రికార్డులు సక్రమంగా ఉన్నట్లు గమనించి, మరింత మెరుగైన నిర్వహణకు తగిన సూచనలు చేశారు. 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని ఈ సంవత్సరం కనీసం 100 శాతం వచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన విజయ్ కుమార్



**సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నీలాహళ్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం,సమానత్వం, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ఆవరణలో గ్రామ యూత్ తో కలిసి విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చేంజ్ పొలిటికల్ సిస్టం యూత్ సభ్యులు హైదరాబాద్ ఉరుకుందు, మునెప్ప,రాము,మని ఉరుకుందు,వెంకట్ ,చంద్రశేఖర్, ఈరన్న, గోపాల్, విజయేంద్ర, తిరుమలేష్,రాజు, నరసింహులు, తరేష్, సురేష్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**పాలమూరు సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత ఒక మహోన్నత వ్యక్తి లీగల్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావితరాలకు ఎంతో మార్గ నిర్దేశం చేసిన మహనీయుడని మహబూబ్నగర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం న్యాయవాదుల సంఘం భవనం ఎదుట అం బేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి అంబేద్కర్ అందించిన కృషి, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, కార్యవర్గ సభ్యులు,సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

**చారకొండ, సూర్య న్యూస్:** మండల కేంద్రంతో పాటు శిరసనగండ్ల గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ %డ% బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ



సందర్భంగా జిల్లా జేఏసీ కో కన్వీనర్ సాయి మహరాజ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీలు రాజ్యాధికారం పొందినప్పుడు మాత్రమే అంబేద్కర్ కి అసలైన నివాళులర్పించినట్లు అవుతుందని రాజ్యాధికారం కోసం అందరూ పాటుపడాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శేఖర్ ,విష్ణు, మండల %జీూజ% నాయకులు చంద్రశేఖర్ మహారాజ్, వెంకటేష్, రాధాకృష్ణ , మల్లేష్ , విజయ్, మొగులయ్య , కొండల్, ఆంజనేయులు, తానేష్ , యాదగిరి, శివ,ఉదయ్, శీను, తదితరులు పాల్గొన్నారు

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని జై భీమ్ భిక్షా సమితి, శ్రీ మహేంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర దళితనేత మరియు జై భీమ్ దీక్షా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్ ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహేంద్రనాథ్ యువజన సంఘం అధ్యక్షుడు వంకేశ్వరం శ్రీనివాసులు మాజీ ఎంపిటీసీ కొత్త గంగాధర్ జై భీమ్ దీక్షా సమితి ప్రధాన కార్యదర్శి కొత్త పరశురాముల మిద్దె వెంకటస్వామి, వంకేశ్వరం వెంకటస్వామి, వంకేశ్వరం శివశంకర్ వై. నరేష్, వంకేశ్వరం రామస్వామి కె.ఆర్. స్వామి, బోనాసి కృష్ణ ప్రసాద్ వసంతపురం పరశురామ్ తదితరులు పాల్గొన్నారు

**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల పరిధిలో ని పొలికేపాడు గ్రామంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్



యాదవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పేదల బతుకులు ఆశలు నింపుతున్నాయని అన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బిఎస్పి అసెంబ్లీ ఇన్చార్జి మైబుల్స్ వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారయ్య కురుమయ్య రామస్వామి నాగరాజు రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు యాదవ సంఘం నాయకులు తదితరులున్నారు

## పులికల్ పాఠశాలలో మాక్ పోలింగ్ తో వినూత్న అవగాహన





**ఐజ సూర్య న్యూస్ :** ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాలనే సదాశయంతో పులికల్ గ్రామంలోని పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి పర్యవేక్షణలో విద్యార్థులకు మాక్ పోలింగ్ (నమూనా పోలింగ్) విధానంపై అవగాహన కల్పించారు. నిజమైన పోలింగ్ కేంద్రం తరహాలో ఏర్పాట్లు చేసి, విద్యార్థులే ఓటర్లుగా, పోలింగ్ అధికారులుగా మారి ఈ ప్రక్రియను నిర్వహించారు. తద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యత, పోలింగ్ బూత్ ఏర్పాట్లు, ఓటు వేసే విధానం వంటి అంశాలను విద్యార్థులు ఆచరణాత్మకంగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా, పాఠశాల విద్యాబోధనతో పాటు పౌరసత్వ బాధ్యతలను నేర్పడంలో చొరవ చూపిన ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ని, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుధీర్, మధు ని స్థానికులు, విద్యావేత్తలు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల బోధనా సిబ్బంది కేవలం అక్షరజ్ఞానమే కాకుండా, విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయం.అదే విధంగా, ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభను అందరూ కొనియాడారు. రేపటి సమాజానికి దిశానిర్దేశం చేయబోయే ఈ చిన్నారులు, చిన్న వయసులోనే ప్రజాస్వామ్య విధులను అర్థం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక స్పృహను పెంచి, భవిష్యత్తులో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రేరేపిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## పరిశోధన రంగంలో పియు ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటాలి-వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం ఫార్మసీ ఆడిటోరియంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ ప్రోగ్రాం ని పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పి రమేష్ బాబులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్. శ్రీనివాస్ ,కీనోట్ స్పీకర్ గా డాక్టర్ సంజీబ్ కె.ఆర్ పౌల్ ,సీనియర్ సైంటిస్ట్ సి ఎస్ ఐ ఆర్ – ఐఐసిటి హైదరాబాద్, అతిథిగా రిజిస్ట్రార్ పి. రమేష్ బాబు ,యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ కన్వీనర్,నోడల్ ఆఫీసర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ సెల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,పాలమూరు విశ్వవిద్యాలయంలో పరిశోధన వాతావరణం నెలకొల్పాలని ముఖ్యంగా అధ్యాపకులు అందరూ కూడా మేధో మతన హక్కులపై అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందాలని పాలమూరు విశ్వవిద్యాలయం పరిశోధన రంగంలో పెద్దపీట వేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కీనోట్ స్పీకర్ గా డాక్టర్ సంజీబ్ కె.ఆర్ పౌల్ ,సీనియర్ సైంటిస్ట్ సి ఎస్ ఐ ఆర్ – ఐఐసిటి హైదరాబాద్, మాట్లాడుతూ, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ లేదా మేధో సంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా భావిస్తారు. వీటిపై లభించే హక్కులకు చట్టపరమైన రక్షణ లభిస్తుంది. మేధస్సు లేదా తెలివితేటల ద్వారా మనుషులు సృష్టించిన వస్తువులు, ఇతర కష్టార్జితంపై అన్ని హక్కులు.. దాని సృష్టికర్తకే ఉంటాయి. దీన్ని వ్యక్తుల మేధస్సుకు లభించే కనిపించని ఆస్తిగా భావిస్తారు. మన దేశంలో చాలా రకాల మేధో సంపత్తి హక్కులు అమల్లో ఉన్నాయి. కాపీరైట్, పేటెంట్లు, ట్రేడ్‌మార్కులు, ట్రేడ్ సీక్రెట్లు.. వంటివన్నీ ఈ విభాగంలో ఉంటాయి. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాల చట్టాల్లో మేధో సంపత్తి హక్కులను చేర్చారు. న్యాయ వ్యవస్థల్లో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబుమాట్లాడుతూ ,విద్యారంగంలో వస్తున్నటువంటి శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవత్మకమైనటువంటి మార్పులను అందిపుచ్చుకొని వేద రకాలైనటువంటి పేటెంట్లను పాలమూరు విశ్వవిద్యాలయ అధ్యాపకులందరూ మేదో మదన హక్కులల్లో ముందుండి సాధించాలని సూచించారు.ఈ అవగాహన ప్రోగ్రాం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఈ ఎఫ్ ఎస్ అండ్ టి గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ కన్వీనర్,నోడల్ ఆఫీసర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ సెల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ నాగం కుమారస్వామి, కో కన్వీనర్ డాక్టర్ ఎం రాజశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ. కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఫార్మసీ కాలేజ్ డాక్టర్ సిహెచ్. రవికాంత్, హెచ్ ఓ డి ఫార్మసీ కాలేజ్ డాక్టర్ వి ప్రభాకర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ శివకుమార్ సింగ్, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. ఈశ్వర్ కుమార్. డాక్టర్ శిలాస్, డాక్టర్ రవీందర్ గౌడు, బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యూహాత్మకం వేగం చురుకుదనంతోనే విజయం

### - జాతీయస్థాయిలో తెలంగాణ ఖ్యాతిని చాటాలి - ఎంవీఎస్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ సత్యభాస్కర్ రెడ్డి



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్** నియమాలు పాటిస్తూ వ్యూహాత్మక వేగం, చురుకుదనంతోనే కబడ్డీలో విజయం సాదించగల్గుతారని ఎంవీఎస్ డిగ్రీ కాలేజ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్, ప్రొఫెసర్ డా సత్యభాస్కర్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్ లోని ఇండోర్ లో నిర్వహిస్తున్న 51వ రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ పోటీలకు శనివారం అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.రెడ్డి మాట్లాడుతూ ,నిరంతర సాధనతో రైడింగ్, డిఫెండింగ్ వ్యూహాలను బాగా నేర్చుకోవాలన్నారు. కబడ్డీ పద్మవ్యూహం లాంటిదని ప్రత్యర్థి కోర్టులోకి వెళ్లి విజేతగానే తిరిగి రావాలన్నారు. తమదైన ఉడుంపట్టుతో ప్రత్యర్థిపై పైచేయి సాధించాలన్నారు. పట్టుదలతో కష్టపడితేనే జట్టు విజేతగా నిలుస్తుందన్నారు. టీమ్ వర్క్ అత్యంత ప్రధానం అని సూచించారు. బలాలు, బలహీనతలను బేరీజు వేసుకుని బలం పెంచుకుంటూ బలహీనతలను అధిగమిస్తూ ముందుకు సాగాలన్నారు. భారత మహిళలు జగజ్జేతలుగా నిలిచారని గుర్తు చేశారు. అంకిత భావం, పట్టుదలకు ఈ విజయమే నిదర్శనం అన్నారు. ఉమ్మడి పాలమూరు క్రీడా కారులు రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని చాటాలన్నారు. అంతకు ముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ, ఒలంపిక్ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, బాల్ రాజు, శ్రీను, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి



**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ శిల్పి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి ఉప్పునుంతల మండల కేంద్రంతో పాటు కంసానిపల్లి, జప్తి సదగోడు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మహానుభావుడికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ మండల అధ్యక్షుడు బొల్లె లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు పాత్కూల్ కుర్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు తోల మహేష్ యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, డీఎస్పీ మండల అధ్యక్షుడు బొల్లె శ్రీధర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతగల శ్రీను,నాగర్ కర్నూల్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వెల్టూరి రేనయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పాతుకుల రామచంద్రయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షుడు మడ్డు తిరుపతయ్య గౌడ్, %×చీఖజ% మండల అధ్యక్షుడు మేకల రామచంద్రయ్య,డిసిసీ జర్నల్ సెక్రటరీ జిల్లెల జగత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడమోని భాస్కర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడముని శ్రీను,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాందాస్,పూలే%–%అంబేద్కర్ జాతర కమిటీ మండల అధ్యక్షుడు జంపుల గణేష్,మాజీ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీను,హ్యూమన్ రైట్స్ సభ్యుడు మహేష్, పి.కొండల్, అంబేద్కర్ సంఘం సభ్యులు బాలయ్య, నిరంజన్, బాలస్వామి, రేనయ్య, చంటి, మల్లయ్య, శేఖర్, చింతల బుచ్చయ్య, భీమయ్య, శ్రీనివాసులు, శివలింగం, మల్లేష్, బాలరాజు, చెన్నకేశవులు తదితర నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లు కీలకం

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి సూర్యన్యూస్:** ఎన్నికల ప్రక్రియను సూక్ష్మంగా పరిశీలించి, ఎన్నికల ప్రక్రియ నివేదికను సమర్పించాలని, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి అన్నారు నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే తొలి విడత పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశం మందిరంలో 55 మంది మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణకు నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్ దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడమే అత్యంత కీలకమని, పీవోలు, ఏపీవోల విధుల్లో జోక్యం చేసుకోవద్దని, పోలింగ్ ప్రక్రియను జాగ్రత్తగా గమనించాలని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతుందా లేదా లేదా అని పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, పోలింగ్ రోజున ఉదయం 6 గంటల కల్లా నిర్దేశించిన పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి అభ్యర్థుల ఏజెంట్లు మినహా మిగతా వారిని ఎవరిని అనుమతించొద్దని, పోలింగ్ కేంద్రాల్లోకి వాటర్ బాటిల్లు, సెల్ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని కలెక్టర్ చెప్పారు. జిల్లా పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.... పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్ తరఫున కళ్లు, చెవుల లాగా పనిచేయాలని ఆమె సూచించారు. ఎలక్షన్ కమిషన్ కు కన్నులాంటి వారని, మీ ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియ చూస్తుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో మొత్తం 55 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 55 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు ఆమె పేర్కొన్నారు. మూడు దశల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వర్తించి నివేదికలు అందించాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పరిషత్ అదనపు సిఈవో గోపాల్ నాయక్, డిపిఓ శ్రీరాములు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్.అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచదేశాలకు స్ఫూర్తి

### - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని, అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరుగుతుందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చౌక్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్ల చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరిగిందని అందువల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యిందని అన్నారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ హరిజన, గిరిజన, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించారని అంబేద్కర్ ఆశయాలను నేటియువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ కౌన్సిలర్స్ పెండెం నాగన్న యాదవ్, కంచె రవి, నీలస్వామి, సంపత్ రెడ్డి, కరుణాకర్, ఎర్ర మన్యం, బషీర్, సత్యం తదితరులు ఉన్నారు.

## రెండోవ విడత ఎన్నికల ర్యాండమైజేషన్ పూర్తి

### : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో రెండోవ విడతలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి, టీ–పోల్ పోర్టల్ ద్వారా ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా 7 మండలాలలోని రెండో విడతలో నిర్వహించే 151 గ్రామ పంచాయతీలు, 1412 వార్డులకు ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), ఓపిఓలకు (ఓపిఓ) ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని ఈ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని పరిశీలకులు వివరించారు. రెండో విడత గ్రామపంచాయతీ సంబంధించి 4106 సిబ్బంది (పీఓలు, ఓపిఓలు కలిపి) రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఎన్నికల నోడల్ అధికారి డీఈవో రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్ ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికార విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి దేవరకద్ర,చిన్న చింతకుంట,కౌకుంట్ల,కోయిల్ కొండ, మిడ్జిల్, హన్వాడ మండలాలకు సంబంధించి రెండవ దశ ర్యాండమైజేషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అంతరాయాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. రెండవ దశ ఎన్నికలు జరిగే మండలాల్లోనీ 151 జి.పి లు,1334 వార్డులకు కలిపి 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిపి 1601 పిఓలకు, 1902 ఓపిఓలకు, మొత్తం 3503 మందికి రాష్ట్ర ఎన్నికల సంఘం టి. పోల్ పోర్టల్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి. ఓ.నవీన్, తదితరులు పాల్గొన్నారు

## బీసీ అభ్యర్థులను గెలిపించాలి

### - బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్




**పాలమూరు సూర్య న్యూస్:** ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచర్ల యుగేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, బీసీలంతా రాజకీయ చైతన్యం కావాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పడం విచారకరమన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగినందునే సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈశ్వరచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేసి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు భరత్, వి.వీ. గౌడ్ అంజన్న,దేవర శివ, ధర్మేంద్ర సాగర్,రమేష్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు జరగాలి : డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి, గుండూరు, మార్చాల గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్సై మాధవరెడ్డి తో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పి సూచించారు, సంఘవిద్రోహ శక్తులు ఎలాంటి దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడిన పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు 8008622757